2024 పాఠకులకు, ప్రకటన కర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు 2024

ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు

నగరి: నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని ఆలయాలు ముస్తాబవుతున్నాయి. స్థానిక కరియమాణిక్య స్వామి ఆలయంలో రాజీవ్‌నగర్ గుట్టపై వెలసిన సాయి దివ్యధామంలో నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కరకంఠేశ్వర స్వామి ఆలయంలో, బుగ్గ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

వైఎస్సార్‌సీపీ మండల కమిటీలు

చిత్తూరు కార్పొరేషన్: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు చిత్తూరు నియోజకవర్గ పార్టీ కమిటీని నియమిస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు.

- చిత్తూరు రూరల్ పార్టీ కమిటీ అధ్యక్షుడిగా త్యాగరాజులు, ఉపాధ్యక్షులుగా రాబర్ట్, భాస్కర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా ప్రతిమారెడ్డి, సురేష్, జయపాల్, కోశాధికారిగా భాస్కర్, కార్యదర్శులుగా నందకుమార్, బి.కరుణాకర్, మార్టిన్, కోటి, రామ్మూర్తి, స్టాన్లీ, ఈసీ మెంబర్లుగా మురుగ, ప్రభాకర్, నాగేంద్రరెడ్డి, ప్రసాద్‌నాయుడు, మనవలన్, వినాయకం, వేలుస్వామి, దిలీప్‌రెడ్డి, పూర్ణచంద్రారెడ్డి, వెంకటేష్‌నాయుడులను నియమించారు.
- చిత్తూరు క్లస్టర్–1 పార్టీ కమిటీ అధ్యక్షుడిగా టిమ్ స్టిఫెన్, ఉపాధ్యక్షులుగా మనోహర్‌రెడ్డి, హేమకుమార్, ప్రధాన కార్యదర్శులుగా జగన్, శిరీష్‌రెడ్డి, రాయల్‌కుట్టి, కోశాధికారిగా ఆర్.చంద్రశేఖర్, కార్యదర్శులుగా బాలాజి, చాన్‌బాషా, రవీంద్ర, శేఖర్‌బాబు, ద్వారకనాథరెడ్డి, ప్రేమ్ జేఎంసీ, ఈసీ మెంబర్లుగా విజయ్‌రెడ్డి, ఏ.జీ.లక్ష్మణస్వామి, హేమారెడ్డి, పి.నవీన్‌కుమార్, మధుబాబురెడ్డి, బబ్లూ, కిషోర్, నరేష్, జస్టిన్
- చిత్తూరు క్లస్టర్–2 పార్టీ కమిటీ అధ్యక్షుడిగా జ్ఞానజగదీష్, ఉపాధ్యక్షులుగా వి.వెంకటరమణ, మారన్, ప్రధాన కార్యదర్శులుగా అమరనాథరెడ్డి, అల్తాఫ్, ఉన్ని, కోశాధికారిగా ఎల్‌ఐసీ బాలసుబ్రమణ్యంరెడ్డి, కార్యదర్శులుగా దస్తగిరి, నవీన్, సంతోష్, అంజాద్, రవి, దినేష్, ఈసీ మెంబర్లుగా మురుగ, మురళీ, సందీప్, వెంకట, శివ(స్టోర్), శివ (టైల్స్), పూంగొడి, విశ్వనాథ్, గోకుల్‌నాయుడులను నియమించారు.
- గుడిపాల మండల అధ్యక్షుడిగా జనార్దన్, ఉపాధ్యక్షులుగా సుధాకర్‌నాయుడు, మధురెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా బాబు, చిట్టిబాబు, కోశాధికారిగా వెంకటేష్‌రెడ్డి, కార్యదర్శులుగా శివాజి, ఉత్తరకుమార్, సిలంబరసన్, రమణ, సూరి, రెడ్డెప్ప, రాము, రవీంద్రరెడ్డి, వాణి, రవి, కృష్ణన్, సంపత్, సుధాకర్, కార్తీక్, ప్రవీన్, కలైఅరసి, ప్రకాష్‌లను నియమించారు.

పూతలపట్టు నియోజకవర్గ మండల కమిటీలు

పూతలపట్టు(యాదమరి): పూతలపట్టు నియోజక వర్గ వైఎస్సార్‌సీపీ నూతన కమిటీని రాష్ట్ర వైఎస్సార్‌సీపీ పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఇందులో అధ్యక్షులు, ఇద్దరు ఉపాధ్యక్షులతో పాటు 27 మంది సభ్యులతో కమిటీలను నియమించారు. కమిటీల వివరాలు.

మండలం	అధ్యక్షుడు	ఉపాధ్యక్షుడు
బంగారుపాళ్యం	రామచంద్రారెడ్డి	క్రిష్ణమూర్తి, చంద్రయ్య
ఐరాల	చంద్రశేఖర్ రెడ్డి	రాజేష్‌కుమార్‌రెడ్డి,గురవయ్య
పూతలపట్టు	శ్రీకాంత్‌రెడ్డి	రాజేంద్రన్, సుబ్రమణ్యం
తవణంపల్లె	సీపీ. హరిరెడ్డి	సతీష్ రెడ్డి, స్వరూప్ రెడ్డి
యాదమరి	ధనంజయరెడ్డి	వరదప్పనాయుడు, ఢిల్లయ్య

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సభ్యులు

బంగారుపాళెం: మండలంలోని మొగిలి శివాలయంలో ఆదివారం కరణం సంక్షేమ సంఘం 2024 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వయంభు శ్రీమొగిలీశ్వరస్వామి, శ్రీకామాక్షి అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం క్యాలెండర్‌ను ఆ సంఘ ఉప కార్యదర్శి శంకరన్ ఆవిష్కరించారు. సంఘ గౌరవాధ్యక్షుడు తులసీరామ్, అధ్యక్షుడు భాస్కర్‌పిళ్లై, ప్రధాన కార్యదర్శి రవీంద్రప్రసాద్, కోశాధికారి సుబ్రమణ్యంపిళ్లై పాల్గొన్నారు.

మల్లిక మృతి బాధాకరం



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ఆరణి

గుడిపాల: శ్రీరంగంపల్లె సర్పంచ్ మణి సతీమణి మల్లిక మృతిచెందడం చాలా బాధాకరమని చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. ఆదివారం మల్లిక అనారోగ్యంతో మృతిచెందింది. ఆమె మృతదేహానికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పూలమాల వేసి నివాళులర్పించారు. శ్రీరంగంపల్లె సర్పంచ్ మణిని ఆదుకుంటామన్నారు. ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నేతలు డానియల్, సాయి, రజనీకాంత్, అన్బు, జాషువా నివాళులర్పించారు.

రాస్ కేంద్రం పరిశీలన



రికార్డులను పరిశీలిస్తున్న సీఈఓ

చిత్తూరు కలెక్టరేట్: నగరంలోని తపోవనం వద్ద ఉన్న రాస్ వయోవృద్ధులు, విభిన్న ప్రతిభావంతుల కేంద్రాన్ని జెడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి ఆదివారం పరిశీలించారు. ఆ కేంద్రంలోని వసతులను, రికార్డులను పరిశీలించారు. విభిన్న ప్రతిభావంతుల విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కేంద్రం నిర్వాహకులు ముత్యాలశెట్టి పాల్గొన్నారు.

సూర్య నమస్కారాల బోర్డులు ఏర్పాటు

చిత్తూరు అర్బన్: ఓం మిత్రాయ నమః..ఓం రావీయేనమః..ఓం సూర్యనారాయణ నమః.. అంటూ సూర్య నమస్కారాలు చేయడం ద్వారా నగర ప్రజలు ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని నగర కమిషనర్ జె.అరుణ పిలుపునిచ్చారు. కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలతో నగర ప్రజల కోసం కట్టమంచి చెరువు కట్టపై ఉన్న వాకింగ్ ట్రాక్‌లో సూర్య నమస్కారాల్లోని 12 ఆసనాలకు సంబంధించిన బోర్డులను ఏర్పాటు చేశారు. మంచి ఆరోగ్యానికి సూర్య నమస్కారాలు ఎంతగానో దోహదపడతాయి. వీలును బట్టి ఈ ఆసనాలను అందరూ సులభంగా వేయవచ్చు. చెరువు కట్ట సుందరీకరణ పనుల్లో సూర్య నమస్కారాలపై అవగాహన పెంచడం కోసం 12 ఆసనాల చిత్రాలు.. ఆసనాల వల్ల కలిగే ప్రయోజనాలను తెలియజేస్తూ బోర్డులను ఏర్పాటు చేయించారు. కొత్త సంవత్సరంలో ఒక కొత్త ఆలోచనతో చేపట్టిన ఈ కార్యక్రమంపై నగరవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

3న పింఛన్ల పంపిణీ

పూతలపట్టు: జనవరి నుంచి పింఛన్ లబ్ధిదారులకు రూ.3వేలను అందించాలనే నేపథ్యంతో జనవరి 3వ తేదీ పూతలపట్టు ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో పింఛన్ అందించే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ గారి ఓ ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యతిథిగా స్థానిక ఎమ్మెల్యే ఎంఎస్ బాబు హాజరవుతున్నట్లు తెలిపారు. వారి చేతుల మీదుగా లబ్ధిదారులకు రూ.3వేలను అందిస్తున్నట్లు తెలిపారు. కావున ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, లబ్ధిదారులు హాజరుకావాలని తెలిపారు.

నూతన సంవత్సరానికి ప్రత్యేక ఏర్పాట్లు

బంగారుపాళెం: నూతన ఆంగ్ల సంవత్సరానికి మండలంలోని ఆలయాలు ముస్తాబయ్యాయి. ఆంగ్ల సంవత్సరాన్ని పురష్కరించుకుని సోమవారం ఆలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు చేపట్టనున్న నేపథ్యంలో మండలంలోని మొగిలి శివాలయం, బంగారుపాళెంలోని ముత్యాలమ్మ ఆలయం, ఓంశక్తి ఆలయం, నలగాంపల్లెలోని శ్రీవేంకటేశ్వరాలయం, మొగిలి వెంకటగిరిలోని రామాలయం, వజ్రాలపురంలోని బోయకొండ గంగమ్మ ఆలయాలతో పాటు మండలంలోని వివిధ మాల్లోని ఆలయాలలో నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లను చేపట్టారు. ఆలయాలను పచ్చని మామిడి తోరణాలు, విద్యుద్దీపాలతో అలంకరించారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

తవణంపల్లె: మండలంలోని నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తవణంపల్లె ఎస్ఐ సుధాకర్‌రెడ్డి ఆకాక్షించారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

రాముడి అక్షింతల ఊరేగింపు

ఐరాల: అయోధ్య రామజన్మ భూమి నుంచి వచ్చిన అక్షింతలను మండల అయోధ్య తీర్థ ట్రస్ట్ సభ్యుడు రాజేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఊరేగించారు. పాతపాళ్యం ఓం శక్తి ఆలయం నుంచి తలపై భక్తులు అక్షింతలను పెట్టుకుని ఊరేగింపుగా స్థానిక కోదండరాముల స్వామి వారి ఆలయానికి చేరుకుని అక్షింతలకు పూజలు నిర్వహించారు. సీతా రామ లక్ష్మణ వేషధారణలో చిన్నారులు ఆకట్టుకున్నారు. అనంతరం భక్తులకు అక్షింతలను పంపిణీ చేశారు.

మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన విజయానందరెడ్డి

చిత్తూరు రూరల్: తిరుపతిలోని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ఆదివారం ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానందరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



మంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న విజయానందరెడ్డి

జెడ్పీ చైర్మన్‌ను కలిసిన అధికారులు

చిత్తూరు కార్పొరేషన్: జెడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులుకు అధికారులు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. తిరుపతిలోని మంత్రి పెద్దిరెడ్డి నివాసంలో జెడ్పీ చైర్మన్‌ను అధికారులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. డీఆర్‌ఓ రాజశేఖర్, మదనపల్లి ఆర్డీఓ మురళి, తిరుపతి డీటీసీ బసిరెడ్డి, జెడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



జెడ్పీ చైర్మన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న అధికారులు

బైక్ దగ్ధం

పూతలపట్టు: పార్క్ చేసిన ఉన్న బైక్ దగ్ధమైన ఘటన పూతలపట్టులో చోటుచేసుకుంది. ఆదివారం పూతలపట్టులోని జెడ్పీ హైస్కూల్ ఆవరణలో పొగలు రావడం స్థానికులు గమనించారు. వెంటనే స్థానికులు అక్కడికి వెళ్లి చూడగా అక్కడ పార్క్ చేసి ఉన్న బైక్ మంటల్లో దగ్ధమవుతోంది. పక్కనున్న మరో బైక్ సగం దగ్ధమైంది. స్థానికులు వెంటనే మంటలను ఆర్పారు.